భద్రాద్రి రామయ్యకు స్వర్ణపుష్పార్చన

నిత్యకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, మే 18: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం అంతరాలయంలోని మూలవరులకు 108 స్వర్ణ పుష్పాలతో అర్చకులు స్వామివారికి అర్చన నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని బేడామండపానికి తీసుకువచ్చి శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

ఆర్య వైశ్యులు అన్ని రంగాలలో రాణించాలి

ఆర్థిక సాయం అందజేస్తున్న జిల్లాఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు రమేశ్

ఇల్లెందు, మే 18: ఆర్యవైశ్యులు విద్యా, వైద్య, వ్యాపార, రాజకీయ రంగాల్లో రాణించినప్పుడే అభివృద్ధి సాధిస్తారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ధారా రమేశ్ అన్నారు. ఆదివారం ఇల్లెందు పట్టణంలో ఇల్లెందు ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్యవైశ్య మహాసభ జిల్లా భవన నిర్మాణం కోసం స్థలసేకరణ జరిగిందన్నారు. త్వరలో కొత్తగూడెంలో వివాహ పరిచయ వేదిక ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఆర్యవైశ్య హాస్టల్‌లో అర్హులైన ఆర్యవైశ్య పేద విద్యార్థులకు ఉచిత వసతి ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, కోశాధికారి తాతా శ్రీనివాసరావు, ఇల్లెందు ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ యువజన సంఘం అధ్యక్షుడు పొద్దుటూరి నాగేశ్వర రావు, అర్యపల్లి రాధాకృష్ణ, నరేంద్రుల అను, జిల్లా పొలిటికల్ చైర్మన్ కొదుమూరి కోటేశ్వర రావు, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పసుమర్తి కిషోర్, ఉపాధ్యక్షుడు ధీరజ్, అమర్‌గుప్తా, సాయికుమార్, నాగేశ్వరరావు, సుబ్బారావు, బసవయ్య, పురుషోత్తం, బాలకృష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

లైఫ్ సర్టిఫికెట్లు ఎస్‌టీవోకు అందజేయాలి

మాట్లాడుతున్న బందు వెంకటేశ్వరరావు

భద్రాచలం, మే 18: ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు లైఫ్ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో పెన్షన్లు నిలిచిన వారు ఎస్‌టీవో కార్యాలయంలో అందించి పెన్షన్లు పొందాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం తన కార్యాలయంలోఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈనెలలో మిడిల్ ఆఫ్ మంత్ 15 నాటికి సబ్మిట్ చేసిన 69 మందికి ఆగిపోయిన వారికి రెండవ జాబితా కూడా వచ్చిందని, వారి ఖాతాల్లో ఈ రెండు రోజుల్లో పెన్షన్లు జమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కేఎస్ఎల్‌వీ ప్రసాద్, కోశాధికారి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు సుబ్బయ్య చౌదరి, ఎస్.రాజబాబు, మాదిరెడ్డి రామ్మోహనరావు, సత్యనారాయణ, నాళం సత్యనారాయణ, పంపన సత్యనారాయణ, సుబ్రమణ్యం, సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, చుక్కా రాంబాబు, కిషన్‌రావు, బందు నర్సింహారావు పాల్గొన్నారు.

చెరువు కట్టలను పరిశీలించిన ఎమ్మెల్యే

కట్టను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

దుమ్ముగూడెం, మే 18: మండలంలోని పొలురూరి పేట తులశమ్మ చెరువు కట్ట శిథిలావస్థలో ఉండడంతో ఆదివారం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కట్టను పరిశీలించి సంబంధిత అధికారులను మరమ్మతులు చేయాలని ఆదేశించారు. బొజ్జిగుప్ప గ్రామంలో రైతుల పొలాలకు సాగునీరు అందేలా చెక్‌డ్యాంను నిర్మిస్తున్నారు. చెక్‌డ్యాం నిర్మాణ పనులను ఇరిగేషన్ అధికారులు గుత్తేదారులతో త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఆయన వెంట నాయకులు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన

రేగళ్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

కరకగూడెం, మే 18: మండలంలోని రేగళ్ల గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం పరిశీలించారు. నిర్మాణాలు జరుగుతున్న తీరుపై లబ్ధిదారులతో మాట్లాడారు. లబ్ధిదారులు బేస్‌మెంట్ వరకు పూర్తి చేసిన వెంటనే రూ. లక్ష లబ్ధిదారుల ఖాతాలో జమచేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు లైటింగ్ టవర్లు

రామవరం, మే 18: ప్రధాన కూడలిలో ప్రమాదాల నివారణకు సింగరేణి కొత్తగూడెం ఏరియా అధికారులు చర్యలు చేపట్టారు. విజయవాడ-జగదల్పూర్(30) జాతీయ రహదారిపై రాత్రి వేళ చీకటి కారణంగా ఇటీవలి కాలంలో ప్రమాదాలు జరిగాయి. కార్మిక నాయకులు, సింగరేణి ప్రభావిత ప్రాంత ప్రజల విజ్ఞప్తితో ఈ జాతీయ రహదారిపై పాలిటెక్నిక్ వద్ద కూడలిలో 200 వాట్స్‌తో మూడు ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేశారు. 3 ఇంక్లైన్ బంగ్లోస్, బేరియం తండా, టూటౌన్ పోలీస్ స్టేషన్ వద్ద కూడా ఇలాగే టవర్లను త్వరలో ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

కార్పొరేట్ గాలం..

- ఇంటింటికీ తిరుగుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు
- నాణ్యమైన విద్యనందిస్తామంటూ ఆర్భాటాలు
- ఫీజుల పేరుతో నిలువుదోపిడీ
- అర్హత లేని వారితో విద్యాబోధన
- ర్యాంకుల ఆశ చూపుతూ జోరుగా ప్రచారం
- చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు

కొత్తగూడెం గణేశ్ టెంపుల్, మే 18 : కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు ఖరీదైన కార్పొరేట్ విద్యావ్యవస్థను ఇంటింటికీ చేర్చేందుకు విద్యార్థులకు గాలం వేస్తున్నాయి. జూన్‌లో ప్రారంభమయ్యే విద్యా సంవత్సరానికి ఇప్పటినుంచే విద్యార్థుల తల్లిదండ్రులను తమవైపు తిప్పుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. టార్గెట్లు పూర్తి చేయడానికి తమ విద్యాసంస్థలో పని చేసే ఉపాధ్యాయులు, లెక్చరర్లను విద్యార్థుల ఇండ్ల చుట్టూ తిప్పుతున్నారు. నాణ్యమైన విద్యను అందిస్తామని మాయమాటలు చెబుతున్నారు. దీంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ఆయా కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల్లో తమ స్థాయికి మించి ఖర్చు చేసి చేర్పించినప్పటికీ ఆ విద్యాసంస్థల్లో అర్హత లేని బోధకులతో విద్యాబోధన చేయడం వల్ల తల్లిదండ్రుల ఆశలు నిరాశగానే మిగులుతున్నాయి. ర్యాంకుల ఆశ చూపి ఫీజుల దోపిడీకి కార్పొరేట్ విద్యాసంస్థలు రెడ్‌కార్పెట్ పలుకుతున్నాయి. నర్సరీ పిల్లలకు సైతం వేలల్లో ఫీజులు వసూలు చేస్తూ తమ పాఠశాలల్లోనే అత్యధిక రేటు పుస్తకాలు, యూనిఫాంను విక్రయిస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. గడిచిన ఏడాది ఓ కార్పొరేట్ సంబంధించిన పాఠశాలల్లో టెక్నో పేరుతో సుమారు రూ.5 వేలకు సంబంధించిన పుస్తకాలను విద్యార్థులకు అంటగట్టి కనీసం ఆ పుస్తకాలను ఓపెన్ చేసిన పాపాన సైతం పోకపోవడం గమనార్హం.

ఫీజుల దందా..

ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణలో విద్యాశాఖ అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడంతో దందా జోరుగా నడుస్తున్నది. పాఠశాలల నోటీస్ బోర్డుల్లో ఫీజుల వివరాలను ప్రకటించాల్సి ఉండగా ఏ ఒక్క పాఠశాల సైతం ఫీజుల వివరాలు ప్రకటించకుండా విద్యార్థుల తల్లిదండ్రులను అధిక ఫీజుల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్నది. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలకు అనుమతులు అంతంతమాత్రమే ఉన్నాయి. విద్యాశాఖ అధికారులు సరైన పద్ధతిని అవలంబిస్తే సగానికిపైగా పాఠశాలలకు అనుమతులు రాని పరిస్థితులు ఉన్నాయి. పాఠశాలలకు అతి సమీపంలోనే కార్పొరేట్ పాఠశాలలు ఏర్పాటు చేయడం గమనార్హం.

నిబంధనలు పాటించకుంటే కఠినచర్యలు

ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా అధిక ఫీజులను వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠినచర్యలు తప్పవు. అనుమతులు లేని ప్రైవేట్ విద్యాసంస్థలపై నిఘా ఏర్పాటు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ విద్యావ్యవస్థను పటిష్టమైన దిశగా నడిపేందుకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకున్నాం. ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే నాణ్యమైన విద్య అందుతుంది.. ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చేరాలి.

– వెంకటేశ్వరచారి, డీఈవో, భద్రాద్రి కొత్తగూడెం

ప్రచారంలో వెనుకబడిన ప్రభుత్వ విద్యాసంస్థలు..

నాణ్యమైన విద్యావ్యవస్థను నిర్మించేందుకు ప్రభుత్వ విద్యాసంస్థలు తమ శాయశక్తులా కృషి చేస్తున్నప్పటికీ ప్రచారంలో మాత్రం వెనుకబడే ఉన్నాయి. పాఠశాలలు, కళాశాలల వసతిగృహాల్లో అన్నిరకాల సౌకర్యాలు ఉన్నప్పటికీ వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విద్యాశాఖ అధికారులు వైఫల్యం చెందడం, ప్రభుత్వ విద్యాసంస్థలపై తల్లిదండ్రులకు నమ్మకం లేకపోవడంతో ప్రభుత్వ విద్యాసంస్థలు, ప్రైవేట్ విద్యాసంస్థలతో పోటీ పడలేకపోతున్నాయి.

లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

ఇల్లెందు పట్టణంలో భారీ ర్యాలీ చేస్తున్న ఆదివాసీలు, మాట్లాడుతున్న తుడుందెబ్బ రాష్ట్ర నాయకుడు మైపతి అరుణ్ కుమార్

ఇల్లెందు, మే 18: గత 49 సంవత్సరాలుగా ఆదివాసీ గిరిజనులకు అన్యాయం చేస్తు వారి ఫలాలను ఎస్టీలమని చెప్పుకుంటూ అనుభవిస్తున్న లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తుడుందెబ్బ రాష్ట్ర నాయకుడు మైపతి అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం ఇల్లెందు పట్టణంలో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆదివాసీ మహాగర్జన సభ తుడుందెబ్బ జాతీయ కో కన్వీనర్ కల్తి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. తొలుత పట్టణ ప్రధాన రహదారిపై ఆదివాసి సాంప్రదాయ నృత్యాలతో కొత్త బస్టాండ్ సెంటర్‌లో కొమురంభీం విగ్రహానికి పూలమాల వేసి సభాప్రాంగణానికి భారీ ర్యాలీగా చేరుకున్నారు. అనంతరం జరిగిన సభలో అరుణ్ కుమార్ మాట్లాడుతూ చట్టబద్ధత లేకుండా 1976లోఎస్టీ జాబితాలో చేర్చి ఆదివాసీల రిజర్వేషన్‌ను అనుభవిస్తున్న లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో మంత్రిగా ఉన్న సీతక్క, ఆదివాసీ ఎమ్మెల్యేలు, గతంలో ఉన్న ఆదివాసీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ఆదివాసి బిడ్డలకు జరుగుతున్న అన్యాయంపై ఏనాడు నోరు మెదపలేదని ఇకనైనా ఆదివాసీ ప్రజాప్రతినిధులు ఏకమై పోరాడాలని, లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు జేజే.రమేశ్, పొడియం బాలరాజు, ఈసం సుధాకర్, మెట్ల పాపయ్య, అరెం పాపారావు, జోగ రాంబ్రహ్మం, బొగ్గుల రామస్వామి, మూతి రాజు, జారె కృష్ణ, జోగ రామనాథం, కుర్స రాములు, ఇప్రం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఇల్లెందులో నిరసన ప్రదర్శన

అఖిలపక్ష సమావేశంలో మాట్లాడుతున్న టీబీజీకేఎస్ నాయకుడు జాఫర్ హుస్సేన్

ఇల్లెందు, మే 18: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల పిలుపు మేరకు మంగళవారం ఇల్లెందులో జరిగే నిరసన ప్రదర్శనకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అఖిల పక్ష నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణను, అమ్మకాలను ఆపాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్, స్కీమ్ వర్కర్లందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొక్కు సారంగపాణి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నబి, ఐఎన్‌టీయూసీ నాయకులు వెంకటనారాయణ. టీయూసీఐ ఇల్లెందు ఏరియా కమిటీ కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, టీబీజీకేఎస్ ఇల్లెందు ఏరియా ఉపాధ్యక్షుడు జాఫర్ హుస్సేన్, కొప్పుల శ్రీనివాస్,తాళ్లూరి కృష్ణ, ఉపేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు

విజేత జట్టుకు బహుమతి అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దుమ్ముగూడెం, మే 18: మండలంలోని భీమవరం గ్రామంలో అపకా ఈశ్వర్ జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బీఆర్ఎస్ నాయకులు ఆదివారం బహుమతులు అందజేశారు. ప్రధానం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, మండల కన్వీనర్ కణితి రాముడు, కో కన్వీనర్ జానీపాషా, మాజీ ఎంపీపీ రేసు లక్ష్మి, దామెర్ల శ్రీనివాసరావు, లంకా శివ, వాగే కృష్ణ, అపకా వెంకటేశ్వర్లు, సోడే రామారావు, వీర్రాజు, భీమవరం యూత్ కమిటీ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పోపుల పెట్టె... యమ ఖరీదు

దినుసులకు ధరాఘాతం

పోపుల పెట్టెలో దినుసులు

ఆవకాయ పచ్చడి

బూర్గంపహాడ్, మే 18 : వేసవికాలం... అంటే పచ్చళ్ల సీజన్. ఇళ్లలో ఆవకాయ(ఊరగాయ) పెట్టడం ఆనవాయితీ. వంటింట్లో గృహిణులు తంటాలు పడుతున్నారు. పోపు డబ్బాలు నిండుకుంటున్నాయి. కొనుగోలు చేద్దామని బజారుకెళ్తే.. ధరల మోత గుండె గుబేలు చేస్తున్నాయి. అమాంతం పెరిగిన ధరలతో వంటింటి బడ్జెట్ తలకిందులవుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లావ్యాప్తంగా సామాన్యులకు ఇబ్బందులు తప్పడం లేదు.

అమాంతం పెరిగిన ధరలు..

2011 జనాభా లెక్కల ప్రకారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 24.70 లక్షల జనాభా ఉంది. ఈ 14 ఏళ్ల కాలంలో 38లక్షలు దాటినట్లు అంచనా. వంటలో పోపు దినుసులు అధికంగా వినియోగిస్తుంటారు. ధరలు పెరగడంతో నలుగురు నివసించే ఒక మధ్య తరగతి కుటుంబం నెలవారీ నిత్యావసర సరుకులకు రూ.3500 నుంచి 4వేల వరకు ఖర్చు చేస్తున్నారు. పోపు దినుసులకే రూ.800 నుంచి రూ.1000 వరకు ఖర్చుచేయాల్సి వస్తోంది. కూరలకు పోపు పెట్టడానికి ఆవాలు, జీలకర్ర, షాజీ ర, లవంగాలు, ఇలాచీలు, ధనియాలు, మిరియా లు, మెంతులు, దాల్చిన చెక్క తదితర దినుసులు తప్పనిసరి.

పచ్చళ్ల సీజన్‌లో ప్రజలపై భారమే..

ప్రస్తుతం పచ్చళ్ల సీజన్ నడుస్తోంది. వేసవిలో నిల్వ పచ్చళ్లు పెట్టుకోవడం ఆనవాయితీగా వస్తోంది. వంద మామిడికాయలు పచ్చడి పెట్టుకోవడానికి సామాగ్రితో కలిపి రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు ఖర్చవుతోందని మహిళలు చెబుతున్నారు. ఒక్కో మామిడికాయ ప్రస్తుతం రూ.10 నుంచి రూ.12 వరకు ధర పలుకుతోంది. మొత్తం ఖర్చులో దినుసులు, నూనెకు రూ.1500 వెచ్చిస్తున్నారంటే ధరాఘాతం ఏ మేరకు ఉందో అర్థమవుతోంది. మరికొందరు వివిధరకాల పచ్చళ్లు పెట్టుకోవడంతో ఖర్చు రూ.6 వేలను సైతం దాటుతోంది.

ధరల నియంత్రణలో విఫలం..

పప్పులు, నూనెలే కాకుండా పోపు దినుసుల ధరల నియంత్రణలో ప్రభుత్వం విఫలమవుతోంది. బహిరంగ మార్కెట్‌లో ధరలను ఇష్టారాజ్యంగా పెంచేసి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. వ్యాపారులకు ఈ విషయంలో ప్రత్యేక మార్గదర్శకాలు అమలుచేసి ధరల నియంత్రణకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. గతేడాది కన్నా ఈసారి ఊరగాయలకు రూ.500 అదనంగా ఖర్చయిందని కొందరు మహిళలు తెలిపారు.

బహిరంగ మార్కెట్‌లో దినుసుల ధరలు ఇలా..

ప్రస్తుతం మార్కెట్‌లో పోపు దినుసుల ధరలు ఇలా ఉన్నాయి. కిలోల్లో ఆవాలు రూ.140, మెంతులు రూ.140, ధనియాలు 140, జీలకర్ర రూ. 340, మిరియాలు రూ.700, దాల్చిన చెక్క రూ. 400, నూనె 155, ఎల్లిగడ్డలు రూ.180, అల్లం రూ.60లుగా ఉన్నాయి. గత రెండు నెలల క్రితం ధరలో 20శాతం అదనంగా ఈ ధరలు ప్రస్తుతం అమలవుతున్నాయి.

నేడు గిరిజన దర్బార్

భద్రాచలం, మే 18: భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటలకు గిరిజన దర్బార్ నిర్వహించనున్నట్లు ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీడీఏలోని అన్నిశాఖల యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. గిరిజనులు తమ సమస్యలకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.

ఈత పోటీలకు ఆహ్వానం

కొత్తగూడెం టౌన్, మే 18: ఈ నెల 25న సికింద్రాబాద్‌లోని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్విమ్మింగ్ పూల్‌లో రాష్ట్రస్థాయి ఈత పోటీలు ఉంటాయని ఉమ్మడి ఖమ్మం జిల్లా స్విమ్మర్స్ అసోసియేషన్ సెక్రటరీ హనుమంతరాజు ఒక ప్రకటనలో తెలిపారు. పేరు నమోదుకు 98669 23395, 99080 53539 సెల్ నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు.

'ఆయిల్ ఫెడ్‌పై తప్పుడు ప్రచారం'

అశ్వారావుపేట, మే 18: టీఎస్ ఆయిల్‌ఫెడ్‌పై తప్పుడు ప్రచారం సాగుతున్నదని ఆ సంస్థ జనరల్ మేనేజర్ సుధాకర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనిని రైతులు నమ్మవద్దని కోరారు. ఆయిల్‌పాం రంగంలో ఆయిల్‌ఫెడ్ కీలక పాత్ర పోషిస్తున్నదని, రైతులను ప్రోత్సహించేందుకు మార్గ నిర్దేశనం చేస్తున్నదని, సబ్సిడీపై నాణ్యమైన మొక్కలు ఇస్తున్నదని వివరించారు. కొన్ని ప్రైవేట్ ఫ్యాక్టరీలు తక్కువ ఓఈఆర్ ఇవ్వడం కోసం కొందరి ద్వారా తప్పుడు ప్రచారం సాగిస్తున్నాయని ఖండించారు. దేశంలోనే ఆయిల్‌పాం ప్రాసెసింగ్ సంస్థల్లో ఆయిల్‌ఫెడ్ అత్యధిక ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేషియా(ఓఈఆర్) 19.42 శాతం సాధించినట్లు, టన్నుకు అత్యధిక ధర ఇస్తున్నట్లు వివరించారు. ప్రైవేట్ కంపెనీలకు లాభాలు తగ్గాయని, ఈ నేపథ్యంలోనే అవి ఆయిల్‌ఫెడ్ మీద తప్పుడు ప్రచారం సాగిస్తున్నాయని తెలిపారు. దీనిని రైతులు నమ్మవద్దని కోరారు.

యువకుడి ఆత్మహత్య

దమ్మపేట రూరల్, మే 18: తనను తల్లి మందలించడాన్ని 'తట్టుకోలేని' యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ సాయికిషోర్ రెడ్డి తెలిపిన వివరాలు.. మండలంలోని అల్లిపల్లికి చెందిన లావుడ్యా కార్తీక్(20), ఏ పనీ చేయకుండా ఖాళీగా తిరుగుతున్నాడు. ఇదే కారణంతో అతడిని తల్లి మంగ ఈ నెల 16న మందలించింది. దీనిని తట్టుకోలేని అతడు అదే రోజు పురుగు మందు తాగాడు. అతడిని తల్లి మంగ, మేనమామ బాలాజి కలిసి దమ్మపేట ప్రభుత్వాసుపత్రికి, అక్కడి నుంచి ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో ఆదివారం కార్తీక్ మృతి చెందాడు. బాలాజీ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

ఇల్లెందు, మే 18: గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఇల్లెందు మున్సిపాలిటీ పరిధి కాకతీయనగర్‌లో ఆదివారం చోటు చేసుకున్నది. ఇల్లెందు సీఐ బత్తుల సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని కాకతీయనగర్‌కు చెందిన వర్స శశికాంత్ (36) రోజూ వారి కూలీ పనులు చేస్తుంటాడు. శనివారం రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. శ్వాస ఆడక మంచం మీద నుంచి కింద పడి గుండెపోటుతో మృతి చెందాడు. భార్య శిరీష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

గంజాయి వ్యాపారి అరెస్ట్

అశ్వారావుపేట, మే 18: గంజాయి వ్యాపారిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సై యయాతి రాజు తెలిపిన వివరాలు.. గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న ఏడుగురిని ఈ నెల 8న పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరికి గంజాయి సరఫరా చేసిన ఒడిశా రాష్ట్రం మల్కాన్‌గిరి జిల్లాకు చెందిన రాముని ఆదివారం అశ్వారావుపేట బస్టాండ్‌లో అదుపులోకి తీసుకున్నారు. ఆయన నుంచి సెల్ ఫోన్ స్వాధీనపర్చుకున్నారు. అతడిని రిమాండ్‌కు తరలించారు.

తూరుబాక వద్ద వంతెన నిర్మాణం చేపట్టాలి

దుమ్ముగూడెం, మే 18: మండలంలోని తూరుబాక వద్ద ప్రధాన రహదారి పక్కనే ఉన్న కల్వర్టు కుంగడంతో అక్కడ వంతెన నిర్మాణం చేపట్టాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్, కో-కన్వీనర్ కణితి రాముడు, ఎండీ జానీపాషా డిమాండ్ చేశారు. ఆదివారం దుమ్ముగూడెంలో వారు మాట్లాడుతూ మంగళవారం ఉదయం 9 గంటలకు తూరుబాక వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారి దిగ్బంధన చేస్తామని, ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. గత వర్షాకాలంలో భారీ వర్షాలకు గోదావరి వరదల కారణంగా కల్వర్టు కుంగిపోయి రవాణా సౌకర్యానికి అంతరాయం ఏర్పడిందన్నారు. అదేవిధంగా ఈ రహదారి గుండా ప్రయాణించి ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. , ఇప్పటివరకు అధికారులు తాత్కాలిక మరమ్మత్తులే తప్ప శాశ్వత పరిష్కారం చూపలేదని, తక్షణమే కూలిన కల్వర్టు వద్ద వంతెన నిర్మించాలని డిమాండ్ చేశారు.

పూర్వ విద్యార్థుల కలయిక

సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

చండ్రుగొండ, మే 18: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదోతరగతి 2003-2004 బ్యాచ్ విద్యార్థులు అదే పాఠశాలలో ఆదివారం కలుసుకున్నారు. నాటి స్మృతులు నెమరువేసుకున్నారు. సహపంక్తి భోజనం చేశారు. ప్రతి ఏడాది ఇలాగే ఇదే పాఠశాలలో కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు.

సింగరేణిలో పోస్టుల భర్తీకి పరీక్ష

పరీక్ష రాస్తున్న అభ్యర్థులు

కొత్తగూడెం సింగరేణి, మే 18: సింగరేణిలో మైనింగ్ గ్రాడ్యుయేట్ ట్రైనీ (ఈ2 గ్రేడ్), జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ (ఈ1 గ్రేడ్) పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేసేందుకు ఆదివారం స్థానిక సింగరేణి మహిళా డిగ్రీ కాలేజీలో రాత పరీక్ష జరిగింది. మైనింగ్ గ్రాడ్యుయేట్ ట్రైనీ 35 ఖాళీలకు 115 మంది అభ్యర్థులకుగాను 102 మంది హాజరయ్యారు. జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ రెండు ఖాళీలకు ఇద్దరు హాజరయ్యారు. జీఎం (విజిలెన్స్) ప్రసాదరావు, జీఎం (ఆర్‌సీ) బెర్నడెట్ నికోలస్ పర్యవేక్షించారు.

క్రీడలు స్నేహపూర్వక వాతావరణానికి దోహదపడతాయి: డీఎస్పీ

టాస్ వేస్తున్న డీఎస్పీ చంద్రభాను

ఇల్లెందు, మే 18: క్రీడలు స్నేహపూర్వక వాతావరణానికి దోహదపడతాయని ఇల్లెందు డీఎస్పీ